W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

29-4-2025



## ధ్యానం కొనుగోలు పారదర్శకంగా చేపట్టాలి

### కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

సీరియల్ నెంబర్ ప్రకారం రైతుల దగ్గర నుంచి పంట కొనుగోలు చేసి, మిల్లులకు తరలించాలి

08



వరాలకు మొయినేనీ

## భూ భారతి రైతులకు శ్రీరామరక్ష

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఇది నాలుగు గోడల మధ్య తయారుచేసిన స్వార్థపూరిత చట్టం కాదని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.



07

# ఖమ్మంలో తుమ్మల వాక్

## మీరేం చేస్తారో తెలీదు.. భూగర్భడ్రైనేజీ పూర్తి కావాలి

## సిటీలో పర్యటిస్తూ.. ప్రగతిపై అధికారులకు దిశానిర్దేశం

ఖమ్మం, మహా

ఖమ్మం నగరంలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులలో భాగంగా మురుగు నీటి పైప్ లైన్ పనులు రాబోయే వర్షాకాలంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి స్థానిక బైపాస్ రోడ్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించారు.



### 189 కోట్ల 50 లక్షలతో

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం క్రింద దాదాపు 189 కోట్ల 50 లక్షలతో చేపట్టిన భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనులు నిర్మాణంలో ఉన్నాయని, ఈ పథకంలో బాగంగా ఖానాపురం ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు 9.6 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్ లైన్ నిర్మించి, అంతర్గత పైప్ లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రంకు తరలిస్తామని అన్నారు.



06

## రోడ్డుపై మురుగునీటిని తొలగించాలి

భద్రాచలం పట్టణం రాజుపేట కాలనీలో డ్రైనేజీ పూడిక తీయించాలని,కొత్త డ్రైనేజీ లు నిర్మించాలని, ప్రధానంగా యజ్ఞజా స్కూలు ముందు రోడ్డుపై ప్రాణాలు తీస్తున్న మురుగు నీటిని తొలగించాలని కోరుతూ సిపిఎం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో మురుగు నీటి దగ్గర కూర్చుని నిరసన చేపట్టారు.

# నగరపాలకలో ప్రజావాణి

## నగరపాలక సంస్థలో ప్రజావాణి కార్యక్రమం

### దరఖాస్తుల తక్షణ పరిష్కారానికి కమిషనర్ ఆదేశాలు



**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తుదారుని వ్యక్తిగతంగా మాట్లాడిస్తూ, వారు ఏ డివిజన్ నుండి వచ్చారో, ఏ సమస్యను పోషించుకుంటూ వచ్చారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "ప్రతి దరఖాస్తును తక్షణమే పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత సమస్యలు తక్షణ పరిష్కారం పొందగలిగినవైతే, అదే సమయంలో పరిష్కరించాలి. శానిటేషన్‌కు సంబంధించిన సమస్యలు కూడా ఇదే రోజు పరిష్కరించబడేలా చర్యలు తీసుకోవాలి" అని తెలిపారు. అంతేకాకుండా, ఫీల్డ్ విజిట్ ద్వారా సమస్యల పరిష్కారాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా, ప్రతి అర్జీని సమర్థవంతంగా పరిష్కరించే బాధ్యతను అధికారులపై ఉంచారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా, సంబంధిత విభాగాల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం నగరపాలక సంస్థ ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు సత్వర సేవలందించేందుకు, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు సంకల్పబద్ధంగా కొనసాగుతుందని కమిషనర్ అభిషేక్ ఆగస్త్య హామీ ఇచ్చారు.



## మానవత్వం చాటుకున్న బోనకల్ వైస్ ఎంపీపీ రమేష్

**బోనకల్, మహా:** బోనకల్ మండల పరిధిలోని బోనకల గ్రామంలో గత 15 రోజులు క్రితం ఒరిస్సా నుంచి మతిస్థిమితం లేని ఒక మహిళ వచ్చి బోనకల్ తీగల శ్రీదేవి అనే ఒక కూల్ డ్రింక్ షాప్ దగ్గరికి వచ్చి ఉండటం జరిగింది అధికారులకు తెలియజేయంగా ఏ ఒక్కరో కూడా పట్టించుకోకపోవడం వల్ల ఈరోజు మతిస్థిమితం లేని ఆ మహిళను వైస్ ఎంపీపీ గుగులో రమేష్. తీగల శ్రీదేవి బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ కె మధుబాబు ఆదేశాల మేరకు వృద్ధాశ్రమంలో చేర్పించడం జరిగింది,

## ఏకలవ్య ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**టేకులపల్లి, ఏప్రిల్ 28, (మహా):** టేకులపల్లి మండలం కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వాగొడ్డుతండ ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు. బండారి చిద్విలాష్ , గుగులోత్ అవంతిక, ఇద్దరు విద్యార్థులు పై చదువులు కొరకు ఆరవ తరగతి ప్రవేశానికి తెలంగాణా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సెలక్షన్ టెస్ట్ అనే ప్రవేశ పరీక్ష ఆధారంగా ఆంగ్ల బోధన సిబిఎస్ఇ భోధన మాధ్యమంలో వేల మంది పోటిపడ్డ పరీక్షలో, అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పట్టు దలతో చదివితే ఏదైనా దేనైన సాధించగలమనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య మధ్య తరగతి పేద కుటుంబం నుండి బండారి చిద్విలాష్ గూగులోత్ అవంతిక సీటు సంపాదించి నిరూపించారు. బండారి చిద్విలాష్ అనే విద్యార్థి రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో సీటు పైన్ ఆర్ట్ స్కూల్ ల్లో కూడా ప్రవేశ పరీక్ష ల్లో పోటీ పడి వాటిల్లో కూడా సెలెక్ట్ అయ్యాడు.. పాఠశాల ప్రధనోపాధ్యాయులు భూక్యా వీరన్న,అదే పాఠశాలల్లో పని చేస్తున్న తెలంగాణ దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ లక్ష్మా, మాట్లాడుతూ... పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులందరూ, సదరు విద్యార్థులను ఆదర్శం చేసుకొని ,అదే స్పూర్తితో భవిష్యత్తులో మరెన్నో సీట్లు సాధించాలని,ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, క్రమ శిక్షణతో చదివితే ఏదైనా సాధించవచ్చని, చదివిన పాఠశాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచిపేరు ప్రఖ్యాతులు తేవాలని , ఉన్నత స్థాయిలో నిలువాలని ఆకాంక్షించారు.

## తూము సుశీలమ్మకు ఘన నివాళి



**బోనకల్ (మహా):** మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన అమర జీవి తూము ప్రకాష్ రావు సతీమణి సిపిఐ నాయకురాలు రాయన్నపేట మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ సోమవారం స్వర్గస్తులైనారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపారు. వారి వెంట మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ కార్యదర్శి మరీదు భరకయ్య గ్రామ నాయకులు తూము పురుషోత్తం, పారా వెంకటేశ్వరరావు, మందా నరేందర్, తోటకూర వెంకటేశ్వరరావు తదితరులున్నారు

## ప్రజావాణి అర్జీల పరిష్కారం చేయాలి



**ఖమ్మం, ఏప్రిల్ -28,మహా:** ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన ఎం. వేంకటేశ్వర్లు, ఆచార్లగూడెం గ్రామ రెవెన్యూ నందు ఉన్న సాయిలక్ష్మి పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ నుంచి వస్తున్న కాలుష్యం వల్ల పంట నష్టం, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఆ రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం ముస్తాఫానగర్ కు చెందిన షేక్ సైదమ్మ తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.మంలో గోం గూర వెంకటేశ్వర్లు, దొంగల సత్య నారాయణ, గుగులోతు నాగేశ్వరరావు, అల్లిక అంజయ్య, డోకుపర్తి రవీందర్ ,తోడుపునూరి రవీందర్ , రవి రాథోడ్, రేఖా సత్యనారాయణ ,నెల్లూరు బెనర్జీ ,గడీలనరేష్, పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
29-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ఖమ్మం రైల్వే అభివృద్ధి వేగం పెరిగింది

## ఖమ్మం రైల్వే అభివృద్ధిని పనులు పరిశీలించిన బీజేపీ నేతలు

## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, ఏప్రిల్28,మహా:** ఖమ్మం రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిపై స్థానిక రైల్వే స్టేషన్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే సుమారు 50 శాతం వరకు పనులు పూర్తయ్యాయని తెలిపారు. రూ. 25.41 కోట్ల వ్యయంతో జరుగుతున్న ఈ అభివృద్ధి పనుల్లో ఏసీ వేచియుండే గదులు, మెరుగైన శౌచాలయాలు, 12 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టులు వంటి ఆధునిక సదుపాయాలు ప్రయాణికుల వినియోగానికి సిద్ధమవుతున్నట్లు వివరించారు. పరిశీలన అనంతరం నిర్వహించిన సమీక్షలో రైల్వే అధికారులు స్టేషన్‌లో జరుగుతున్న ఇతర పనుల విషయాన్ని కూడా జిల్లా అధ్యక్షుడికి వివరించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కొత్త జనరల్ వెయిటింగ్ హాల్, రిటైరింగ్ గదులు, గోడల నిర్మాణాలు, ప్లాట్‌ఫారమ్ పై అదనపు కప్పు ఏర్పాట్లు, సి.ఓ.పి నిర్మాణాలు వంటి పనులు ప్రాధాన్యత పొందుతున్నాయని తెలిపారు. ఖమ్మం రైల్వే స్టేషన్ 19వ శతాబ్దంలో స్థాపితమైనట్లు గుర్తుచేశారు. హైదరాబాద్ – విజయవాడ ప్రధాన రైల్వే మార్గంలో ఉన్న ఈ స్టేషన్ ఉత్తర–దక్షిణ రైలు మార్గాలను కలుపుతున్న కీలక కేంద్రంగా మారిందన్నారు. సింగరేణి కాలరీస్ వంటి సంస్థల బొగ్గు రవాణాతో పాటు వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఈ స్టేషన్ సేవలు అందిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను రూ. 2,737 కోట్ల వ్యయంతో ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలు చేపట్టిందని, ఖమ్మం స్టేషన్ కూడా ఇందులో భాగమై అత్యాధునిక మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దబడుతుందని ఆయన పేర్కొన్నారు. జాతీయ రైల్వే నెట్‌వర్క్‌లో భాగమైన ఈ అభివృద్ధి ప్రాజెక్టు ఖమ్మం ప్రాంత ఆర్థిక, వాణిజ్య, పర్యాటక రంగాల వృద్ధికి దోహదపడుతుందన్నారు. "అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా రైల్వే ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడమే కాక, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా తీసుకొచ్చిన గొప్ప మార్పు," అని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోంగూర వెంకటేశ్వర్లు, దొంగల సత్యనారాయణ, గుగులోతు నాగేశ్వరరావు, అల్లిక అంజయ్య, డోకుపర్తి రవీందర్ ,తోడుపునూరి రవీందర్ , రవి రాథోడ్, రేఖా సత్యనారాయణ ,నెల్లూరు బెనర్జీ ,గడీలనరేష్, అంకతి పాపారావు, మంద సరస్వతి, పిల్లలమర్రి వెంకట్, మాధవ్, మణి, వీరెల్లి రాజేష్, శాసనాల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు సహకరించాలి



**ఖమ్మం, మహా:** జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ఖమ్మం ఆర్డీవో కార్యాలయం లోని ఆర్డీవో ఛాంబర్ లో నేషనల్ హైవే ప్రాజెక్ట్ భూ సేకరణ బాధితులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. చింతకాని మండలంలోని కోదుమూరు, వందనం గ్రామాల్లో భూసేకరణ చేసే భూ యజమానులు, రైతులతో కలెక్టర్ నష్టపరిహారం పై చర్చించారు. రైతులు తమ యొక్క సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. ఇప్పటికే జాతీయ రహదారి సూర్యాపేట దేవరపల్లి రోడ్డు వలన పొలాలు నష్టపోయి ఉన్నామని, అదే విధంగా గ్రామాల నుండి అమరావతి నాగపూర్ రోడ్డు రావడం ఈ రెండు రోడ్ల వలన గ్రామంలో చిన్న సన్న కారు రైతులు భూములు పూర్తిగా కోల్పోతున్నామని ఆవేదన తెలిపారు.

## కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే సమాచారం అందించండి

### డిఎస్పీ చంద్రభాను

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఆళ్లపల్లి పోలీసులు సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గొత్తి కోయ గ్రామమైన బూస్రాయి గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు డిఎస్పీ చంద్రభాను గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి సౌకర్యాలను అందించడంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎల్లవేళలా ముందుంటారని,ఇతర శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామంలోని యువత మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్,ఆళ్ళపల్లి ఎస్సై సోమేశ్వర్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## మేడే పోస్టర్ల ఆవిష్కరణ

**టేకులపల్లి, మహా:** మండల కేంద్రంలో 139 వ మేడే ను జయప్రదం చేయాలని, మేడే స్ఫూర్తితో పని గంటల పెంపుకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, లివింగ్ వేతనంకై,పోరాడాలని టి యు సి ఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపల సుందర్ పాయం వెంకన్న, మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. టేకులపల్లి లోని సింగరేణి హైటెక్ కాలనీలో మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు. ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే బలమైన కార్మిక, ప్రజా పోరాటాలే మార్గం అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు ఈ కార్యక్రమంలోమోటర్ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి ఇప్పుడు మంచి కార్యదర్శి గూగులోత్ మదార్, ఏరియా నాయకులు ఏనుటి నాగన్న షేక్ షఫీ ప్రసాద్ ఎర్రమ్మ బాబు కౌసల్య ఇంకా తదితర కార్మికులు పాల్గొన్నారు.



## రైతు దగ్గర వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**మణుగూరు,మహా:** రైతు వద్ద నుండి వడ్లను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేయాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సమితి సింగారంలోని రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ నాయకులు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రభుత్వం సన్న వడ్లను కొంటామని చెప్పి ప్రకటించినది, కానీ నేడు గ్రామాలలో సన్న వడ్లు వేసి పంట చేతికి వచ్చిన తర్వాత రైతులు దగ్గర నుండి ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని దీని వలన రైతులు అ ప్రైవేట్ కాంట్రాక్టు వారికి అమ్మే పరిస్థితి ఉందని దీనివలన వీరికి ప్రభుత్వం నుండి రావాల్సినటువంటి బోనస్ కూడా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రతీ రైతు నుండి సన్న వడ్లు కొంటామని చెప్పినటువంటి ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు కొనరని వారి ప్రశ్నించారు.ఆరు కాలం కష్టపడి శ్రమించి పండించినటువంటి పంట చేతికి వచ్చిన తర్వాత ప్రభుత్వం పంటను కొనుగోలు చేయకపోవడం వలన రైతు దిగులుతో ఇబ్బంది పడుతున్నారని,అధికారులకు ఈ విషయం తెలిసిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వడ్లు కొంటామని ప్రభుత్వం బోర్డు ప్రకటించి అక్కడ తగిలించింది. కానీ రైతులు దగ్గర వడ్లు మాత్రం కొనే పరిస్థితి లేదు. ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారు వచ్చి అడిగే పరిస్థితి లేదు ,కొనే పరిస్థితి లేకుండా ఉంది. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు,జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి సారించాలని రైతుల నుండి నేరుగా ప్రభుత్వం సన్నవడ్లు ను కొనుగోలు చేసి వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని, లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో రైతులు యనమల సుధాకర్ పి.శ్రీలత, వెంకటేశ్వర్లు,గుండి నారాయణ,నరసింహారావు ,సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు జక్కుల రాజబాబు, ఎస్డి ఉమర్, రైతులు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



**కూసుమంచి, ఏప్రిల్ 28, మహా:** సంగబత్తుల వెంకటరెడ్డి తన 12 సంవత్సరం బాల్యదశ నుండే కమ్యూనిస్టు ఆశయాలకు, సిద్ధంతాలకు కట్టుబడిన మహోన్నతమైన నేత అని సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండేపాంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ అన్నారు. వెంకటరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కూసుమంచి మండల పరిధిలోని, గైగోళ్ళపల్లి గ్రామంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, మండల సమితి సభ్యులు సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పాండు రంగ చారి, జిల్లా శంకర్, జిల్లా గురవయ్య, లాల్ సింగ్ తండా గ్రామ శాఖ కార్యదర్శి భూక్యా శ్రీకాంత్, గైగోళ్ళపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య, నాయకులు శంకర్, ధరావత్ మల్సూర్, భూక్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం !



కూసుమంచి, ఏప్రిల్ 28, మహా: 139వ "మే డే" స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల రద్దు కై పోరాడుదామని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న, కార్మిక లోకానికి పిలుపు ఇచ్చారు. ఏప్రిల్ 28వ తేదీన ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో 139వ మే డే పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న, మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని ఆయన అన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ర్యాలీ,ప్రదర్శన

### తహశీల్దార్ కార్యాలయం ముట్టడి.. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



**మణుగూరు, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్ నుండి పూల మార్కెట్ వయా అంబేద్కర్ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ఎర్రజెండాలతో సోమవారం భారీ, ర్యాలీ,ప్రదర్శన వచ్చి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ ఎం ఇమ్మానియేల్ మరియు ఎంపీడీవో శ్రీనివాసరావు లకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ...,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఊదరగొట్టి ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకపోవడం దారుణం అన్నారు. కనీసం ఆరు గ్యారంటీ లైన అమలు చేస్తారని ప్రజలు కొండంత ఆశతో ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో ఒక్క సంక్షేమ పథకం కూడా అమలుకు నోచుకోకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేక జ్వాలలు వినిపిస్తున్నాయని అన్నారు.మహిళలకు ఫ్రీ బస్సు అమలవుతుంది కానీ ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీలు అరకొరగా వస్తున్నాయని ఆరోపించారు.ఆత్మీయ భరోసా పేరుతో రూ 12,500 లు ఇస్తామని అలాగే మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు నెలకురూ, 2500 లు ఇస్తామని చెప్పిన హామీలన్నీ అటకెక్కించారని ఎద్దేవా చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వృద్ధాప్య, వితంతువు,వికలాంగుల,ఒంటరి మహిళల పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పి వాటి ఆచూకే లేదని ఆరోపించారు.రాజకీయ జోక్యం లేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే...తహశీల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తాంమన్నారు. మణుగూరు మండల వ్యాపితంగా వందలాదిమంది పేదలు ఇళ్ల స్థలాలు లేక నరకయాతన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఇప్పటికే ప్రభుత్వ భూములను బడా బాబులు కబ్జాలు చేసి ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ కోట్ల రూపాయల దండుకుంటున్నారని, అటువైపుగా రెవిన్యూ అధికారులు చూడకపోవడం దారుణమని మండిపడ్డారు. రెవిన్యూ అధికారులు అరకొరగా ప్రభుత్వ భూములను గుర్తించి అధికారులు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్,సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు,సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు,కొడిశాల రాములు,నైనారపు నాగేశ్వరరావు,దామల్ల లెనిన్ బాబు,పిట్టల నాగమణి,ఉప్పతల నరసింహారావు,కోండ్రు గౌరి,ములకల ఉత్తమ్, గుండి భీమయ్య,పల్లపు నాగేశ్వరరావు,టేకుల సత్యవతి,కుంజా రాజా,కుంజా నరసింహారావు, గుండి రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# భూ భారతి చట్టంతో రైతాంగానికి మేలు

## అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట ,ఏప్రిల్28 మహా:** భూభారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ,

భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలోని మల్లారం రైతు వేధికలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం– 2025 పై అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ,జిల్లా కలక్టర్ జితేష్.వి.పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ జారె మాట్లాడుతూ రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత ను తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. ప్రతి రెవిన్యూ గ్రామానికి ప్రత్యేకం గా రెవిన్యూ పరిపాలనా ధికారిని నియమించి తద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. " క్షేత్ర స్థాయి లోనే భూ సమస్యలు పరిష్కారం ."

జిల్లా కలక్టర్ జితేష్.వి.పాటిల్

భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. డిజిటల్ పవ ర్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్.ఓ.ఆర్. చట్టం ,భూభారతి చట్టంలోని వివిధ అంశారను రైతులకు పూర్తిగా వివరించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులు ,గిరిజనేతరులు ఎటువంటి భయాందోళనకు గురి కా వొద్దని ,చట్టం పరిదిలో నే ప్రతి విషయానికి పరిష్కారం ఉంటుందని తెలిపారు. మండలంలో అత్యధిక శాతం భూములు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నాయని , వాటికి కూడా చట్ట సవరణ ఉందన్నారు. ఎవరైతే భూస్వాములు 1/70చట్టం పరిదిలో ,వాటి నిబంధనల ప్రకారం సాగులో ఉండి ,పట్టాదారుగా చెలామణి కాబడుతున్నారో వారికి ఈ క్రొత్త చట్టం వలన ఎటువంటి ఇబ్బంధులు తలెత్తవన్నారు. చట్టపరంగా లేకుండా ,రికార్డుల ఆధారం లేకుండా ఉన్నవారికి ఆ భూములు ఎలా సంక్రమించాయనే విషయంపై పూర్తి స్థాయిలో పరిశీలన చేసి , రికార్డుల లో లేని వారి పట్టా పాస్ బుక్ ను రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో , మండల ఇన్ చార్జ తహసీల్దార్ వాణి ,ఎంపీడీఓ రవీంద్ర రెడ్డి ,వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ,అధికారులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ ముఖ్యనాయకులు ,,రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

### కోర్టులతో కాలయాపన వద్దు

ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను ,రాబోవు తరాలకు తలనొప్పిగా కాకూడదని , నూతన భూభారతి చట్టం ఎవరి పరిధిలో నైతే పరిష్కారం ఉందో అక్కడే పరిష్కరించుకోవాలని చట్టం వివరిస్తుందన్నారు. కోర్టుకు వెళ్ళాలంటే సామాన్య మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బంధులు పడుతున్నారు అని వివరించారు. భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.

## పులి కనకదుర్గయ్యకు నివాళులర్పించిన జర్నలిస్టులు



**తల్లాడ, ఏప్రిల, 28( మహా):** సీనియర్ పాత్రికేయులు వైరా ప్రజాపక్షం రిపోర్టర్ పులి కృష్ణార్జునరావు తండ్రి పులి కనకదుర్గయ్య ఇటీవల మరణించిన విషయం తెలిసినదే.తల్లాడ మండల జర్నలిస్టులు అందరూ కలిసి వారు స్వగృహమైన రామచంద్రపురం గ్రామంలో వారి ఇంటి వద్దకు వెళ్ళి పులి కనకదుర్గయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పాత్రికేయులు పులి కృష్ణార్జునరావు కి మనోధైర్యం అందించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణరావు, సీనియర్ పాత్రికేయులు దుగ్గిదేవర అజయ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు మోదుగు జయరాజు,మొరుగు కృష్ణ మరియు గొడ్ల ప్రశాంత్, రుద్రాక్ష నరసింహచారి పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



**దమ్మపేట,మహా:** కోడి పందాలు, పేకాట మరియు బెట్టింగుల వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేశారు. సోమవారం దమ్మపేట పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.కోడిపందాలు,పేకాట,బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డుపై మురుగునీటిని తొలగించాలి



**మహా భద్రాచలం:** భద్రాచలం పట్టణం రాజుపేట కాలనీలో డ్రైనేజీ పూడిక తీయించాలని,కొత్త డ్రైనేజీ లు నిర్మించాలని, ప్రధానంగా యజ్ఞజా స్కూలు ముందు రోడ్డుపై ప్రాణాలు తీస్తున్న మురుగు నీటిని తొలగించాలని కోరుతూ సిపిఎం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో మురుగు నీటి దగ్గర కూర్చుని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ, గత సంవత్సర కాలంగా కాలనీలోని డ్రైనేజీలు పూడిక తీయడం లేదని, డ్రైన్లు అవసరం ఉన్న చోట నిర్మించాలని దరఖాస్తులు చేసుకున్నప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ఇది సరైనది కాదు అని అన్నారు. ధనికులు నివాసముంటున్న ప్రాంతాలలోనే నిధులు కేటాయింపులు, డ్రైనేజీ క్లీన్ చేస్తున్నారని పేదలు నివాసం ఉన్న ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు జరగటం లేదని విమర్శించారు. అవసరం లేని ప్రాంతాలలో, రియల్ ఎస్టేట్ దందా నడుపుతున్న వారి కోసం రోడ్లు నిర్మిస్తున్న గ్రామపంచాయతీ అధికారులు కాలనీలలో ప్రజలకు అవసరం ఉంది అని అడుగుతున్న చోట ఎందుకు డ్రైనేజీలు, రోడ్లు నిర్మించడం లేదు అని ప్రశ్నించారు.వర్షాకాలం రాకముందే డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసేందుకు గ్రామపంచాయతీ అధికారులు నిధులు కేటాయించాలని మారుమూల కాలనీలలో ఉన్న ప్రధాన సమస్యలపై కేంద్రీకరణ చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, డి కనక శ్రీ, శాఖ కార్యదర్శి కాకా రమణ సభ్యులు మంగమ్మ, చుక్కమ్మ, రాధా, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 30న హెడ్ ఆఫీస్ వద్ద మహా ధర్నాను జయప్రదం చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 28 (మహా):** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని కోలిండియా జీతాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు బి మధు, కరుణాకర్, యాకయ్య , గోపాలరావు , కందగట్ల సురేందర్ లు పిలుపునిచ్చారు. నేడు కార్పొరేట్ , ఏరియా , రుద్రంపూర్, బంగ్లోవ్, రైటర్ బస్తి, సివిల్ సింగరేణి పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ జెఏసి నాయకులు మాట్లాడుతూ, అనేక సంవత్సరాల నుండి జీతాల పెంపుదల కోసం దశల వారి పోరాటాలు చేస్తున్నామని జీతాల పెంపుదల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచుతామని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిన సంగతిని మరిచారన్నారు. కనీస వేతనాలు (ప్రభుత్వ ఉత్తర్వు) జి ఓ 22 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచే విధంగా మేడే సందర్భంగా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు . మేడేలోపు జీతాలు పెంచకపోతే తదనంతరం అన్ని యూనియన్ల తో కలుపుకొని జెఏసి ఆధ్వర్యంలో పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ నెల 30 తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన దీక్ష చేపట్టి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భూక్య రమేష్ జాటోత్ కృష్ణ, అనిల్ ,రవి,గూగులోత్ సక్రాం,సంజీవ్ ,శేఖర్ ,రాజేష్, పద్మ ,భాస్కర్ ,బన్ను బాబురావు తదితరులు పాల్గొన్నారు.










# ప్రపంచంలో కెల్లా గొప్ప చట్టం
# భూ భారతి చట్టం

**జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్**

**భూ సమస్యల శాశ్వత పరిష్కారానికై భూ భారతి**

**ఎంపీ రామ సహాయం రఘు రామిరెడ్డి**

**రైతులందరికీ మేలు చేసే చట్టం భూ భారతి**

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**సత్తుపల్లి, మహా:** ప్రపంచంలో కెల్లా గొప్ప చట్టం భూ భారతి చట్టం మని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజా మ్మిల్ ఖాన్ అన్నారు, సత్తుపల్లి పటస్థానిక వేంసూరు రోడ్డు నందు రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన భూ భారతి చట్టం 20025 పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, దేశంలో 1930, 1950, సంవత్సరంలో నిర్వహించిన భూ సర్వే నే ప్రస్తుతం రాష్ట్రాలు అమలు పరుస్తున్నా యని భూ సర్వే జరిగి సుమారు వందేళ్లు పూర్తయిందని దానికి భిన్నంగా అత్యాధునిక టెక్నాలజీ తో భూ సర్వే నిర్వహించి, సరిహద్దులు నిర్ధారించి, కొలతలు ఆధారంగా గూగుల్ మ్యాప్ తో సర్వే నెంబర్ నిర్ధారించి రెవెన్యూ రికార్డులను రూపొందించటమే భూ భారతి చట్టమని ఆయన తెలిపారు. భూ భారతి చట్టం అమల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా మోడల్ ప్రాజెక్టుగా ఎంపిక చేయటంతో సర్వేకు అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీ యంత్రాలను జిల్లా కు రప్పించి భూ సమస్యల పరిష్కారానికి దిశా నిర్దేశం చేయనున్న చట్టమే భూభారతి చట్టమని. రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహించి 90% భూ సమస్యలను గ్రామాలలోనే పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో రైతు సోదరులందరూ భూ భారతి చట్టాలపై అవగాహన కల్పించుకొని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని. భూభారతి చట్టంలో 23 చట్టాలుగా 19 రూల్స్ తో రూపొందించిన చట్టం అని ఆయన తెలిపారు. గతంలో సాదా బైన మా లో అప్లై చేసుకున్న రైతులకు భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కరించు కోవటానికి దోహదపడుతుందని, ఆస్తి వివాదాలకు తావు లేకుండా కోర్టు చుట్టూ తిరగకుండా నిర్ణీత సమయంలో సమస్యల పరిష్కారం కోసం రూపొందించినదే భూభారతి చట్టమని ఆయన అన్నారు, అనంతరం రైతుల నుంచి భూ సమస్యలను వివరాలను అడిగి తెలుసుకున్నారు త్వరలోనే ఈ సమస్యలన్నిటికీ పరిష్కార మార్గం దొరుకుతుందని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి తాసిల్దార్ కే యోగేశ్వరరావు, ఆర్ ఐ జానిమియా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి సొసైటీ చైర్మన్ చల్లగుళ్ళ నరసింహారావు, రేజర్ల సొసైటీ చైర్మన్ భీమిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మాజీ కౌన్సిలర్ మందపాటి పద్మ జ్యోతి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,.....,

## సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్

గత ప్రభుత్వం హయాంలో రూపొందించిన ధరణి చట్టం ఎవరి ఆమోదం లేకుండా దొరల అహంకారానికి రాత్రికి రాత్రే పుట్టిన చట్టం ధరణి చట్టమని దానికి భిన్నంగా రైతులందరికీ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రైతులందరికీ భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని ఆ చట్టం రైతులందరికీ మేలు చేసే చట్టంగా ఉండాలని లక్ష్యంతో రూపొందించిన చట్టమే భూభారతి చట్టమని రైతు సోదరులందరూ తమ భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా అవగాహన కల్పించుకుని పరిష్కరించుకోవాలని ఆమె కోరారు.తదనంతరం కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్ భూభారతి చట్టంపై రైతు సోదరులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతు సోదరుల ప్రజలకు ఆయన సమాధానాలు ఇచ్చారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికై భూభారతి

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశ గా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఏడాది కాలం నుంచి అనేకమంది న్యాయవాదులు, జడ్జిలు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు ,రైతు సోదరులను సంప్రదించిన తర్వాతే భూ సమస్యల శాశ్వతంగా పరిష్కారానికి భూ భారతి చట్టం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భూభారతి చట్టం అమల్లోకి తీసుకొచ్చారని, దీంతో తెలంగాణలో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులందరికీ మేలు చేసే చట్టం భూభారతి చట్టం

# ఖమ్మంలో తుమ్మల వాక్



**ఖమ్మం, ఏప్రిల్ -28, మహా:** ఖమ్మం నగరంలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులలో భాగంగా మురుగు నీటి పైప్ లైన్ పనులు రాబోయే వర్షాకాలం లోగా పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి స్థానిక బైపాస్ రోడ్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం క్రింద దాదాపు 189 కోట్ల 50 లక్షలతో చేపట్టిన భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనులు నిర్మాణంలో ఉన్నాయని, ఈ పథకంలో బాగంగా ఖానాపురం ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు 9.6 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్ లైన్ నిర్మించి, అంతర్గత పైప్ లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రంకు తరలిస్తామని అన్నారు. ధంసలాపురం నందు 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం, పుట్టకోట నందు 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాలను నిర్మించి శుద్ధి చేస్తారన్నారు. వర్షా కాలం వచ్చే లోపు వర్షపు నీటి కాలువ పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. యు.జి.డి. పనులు ఎలా జరుగుతున్నాయి ఎంతవరకు వచ్చాయనే అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి అవ్వడం కోసం రోజుకి అదనపు సిబ్బంది, జే.సి.బి. వాహనాలు ఉపయోగించాలని అన్నారు. రోజుకి ఎన్ని మీటర్లు పని జరుగుతుంది అనేది అధికారులు అడిగి తెలుసుకుని, ఈ రెండు నెలల్లో సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి కావాలని, వర్షాకాలంలోపు పూర్తి అయ్యేలా కార్యాచరణ చేసి పనులు చేయాలని అన్నారు. యూ.జి.డి. పనుల పర్యవేక్షణకు మరోసారి వచ్చేసరికి ఎంత పనిచేశారు అనేది పరిశీలిస్తానని అప్పటి కల్లా వర్క్ లో ప్రోగ్రెస్ ఉండాలని పనులలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వైరా రోడ్ లోని యూజీడిని సందర్శించి ఎన్ని రోజులలో పనులు పూర్తి చేయగలుగుతాము అనే విషయమై పూర్తి నివేదిక తనకు ఇవ్వాలని అధికారులని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజాపూర్‌లో లొంగిపోయిన 24మంది మావోయిస్టులు

**చర్ల,మహా:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నక్సల్ నిర్మూలన ప్రచారంలో భాగంగా తూర్పు బస్తర్ డివిజన్ పార్తాపూర్ ఏరియా కమిటీ మరియు పశ్చిమ బస్తర్ డివిజన్ భైరమ్‌గఢ్ ఏరియా కమిటీకి చెందిన మొత్తం 24 మంది మావోయిస్టులు సోమవారం పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో రూ.28.50 లక్షల రివార్డుతో ఉన్న 14 మంది మావోయిస్టులు కూడా ఉన్నారు. వీరిలో మావోయిస్టులలో ఏరియా కమిటీకి చెందిన ఏసిఎం, పార్టీ సభ్యులు, ఏఓబిడివిజన్‌కు చెందిన పిఎల్జిఏ సభ్యులు, మాడ్ డివిజన్ ప్లాటూన్ సభ్యులు, కె ఏ ఎం ఎస్ అధ్యక్షుడు, జనతాన సర్కార్ ఉపాధ్యాయులు మరియు వివిధ మిలీషియా కంపెనీల డిప్యూటీ కమాండర్లు ఉన్నారు. బీజాపూర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సిఆర్పీఎఫ్ దేవేంద్ర సింగ్ నేగి, బీజాపూర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ మరియు ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో మావో యిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులందరికీ ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానం కింద ఒక్కొక్కరికి రూ. 50,000 లు ప్రోత్సాహక చెక్కులను అందించారు.

### ఇంగ్లీష్ సంభాషణ కార్పొరేట్ రంగంలో
## విజయానికి మార్గం
డిజిఎం పర్సనల్ రమేశ్ బాబు



**మణుగూరు,మహా:** ఇంగ్లీష్ సంభాషణ నైపుణ్యం కార్పొరేట్ రంగంలో ఉద్యోగాల విజయానికి మార్గం సుగమం చేస్తాయని సింగరేణి మణుగూరు ఏరియా డిజిఎం పర్సనల్ సలగల రమేశ్ బాబు తెలిపారు. సోమవారం మణుగూరు పీవీ కాలనీ సింగరేణి హై స్కూల్లో స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణా తరగతులను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... అలాగే ఇంగ్లీష్ లో స్వేచ్ఛగా మాట్లాడే సామర్థ్యం,విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని ,ఇంగ్లీష్ మాధ్యమ%శీ%లో చదువుకునే విద్యార్థులకు పాఠ్య అంశాలను సులభంగా అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందన్నారు.ఈ శిక్షణా తరగతులు విద్యార్థులకు వారి భాషా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు దోహదపడతాయన్నారు.కార్యక్రమంలో పాఠశాల హెడ్ మిస్ట్రెస్ ఇ జి ఎస్ స్వరూప రాణి,ఇంఛార్జి హెచ్ఎం ఆర్.కళ్యాణి,ఉపాధ్యాయులు ఎం.కృష్ణ బాబు, ఇంగ్లీష్ ఫాకల్టీ కె. రాజసింహ లు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ ప్రెస్ క్లబ్ శాంతి ర్యాలీ




**మణుగూరు,మహా:** కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని సోమవారం మణుగూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. భారత పర్యాటకులను చంపిన ముష్కరులను కఠినంగా శిక్షించాలన్నారు.కార్యక్రమంలో మణుగూరు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మణుగూరు తహాశీల్దార్ గా ఇమ్మానియేల్

**మణుగూరు,మహా:** మణుగూరు తహాశీల్దార్ గా ఎం.ఇమ్మనియేల్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆళ్లపల్లిలో తహాశీల్దార్ గా పనిచేస్తున్న ఆయన మణుగూరు కు బదిలీ కాగా..మణుగూరులో తహాశీల్దార్ గా పని చేస్తున్న రాఘవరెడ్డిని ఆళ్లపల్లికి బదిలీ చేశారు.



మహా పత్రిక



# ధ్యానం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

**పెనుబల్లి ఏప్రిల్- 28:మహా:** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండలంలో పర్యటించారు. రామచంద్రరావు బంజర్ గ్రామంలోని దుర్గా గ్రామ సమాఖ్య ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సేకరించిన ధాన్యం లారీలకు లోడ్ చేసే ప్రక్రియ రిజిష్టర్లు నమోదు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల లెక్కలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో స్పష్టమైన వివరాలు ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. తాలు లేకుండా, తేమ సరిగా వచ్చిన ధాన్యాన్ని రైతులు తీసుకువస్తే ఒక కిలో కూడా తరుగు లేకుండా పూర్తి ధర అందిస్తామని తెలిపారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత మొత్తాన్ని మిల్లులకు పంపించారో అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం నిల్వలు సమయానికి మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కేంద్రంలో నిల్వల పరిస్థితిని ప్రతిదినం సమీక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. రైతులకు అవరోధాలు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందు, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట పెనుబల్లి మండల తహసీల్దార్ గంటా ప్రతాప్ రెడ్డి, ఎంపీఓ ఉపేంద్రయ్య, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు నరేష్, ఏపీఓ జ్యోతి ప్రసన్న, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి ఐద్వా

**సత్తుపల్లి:మహా:** సత్తుపల్లి స్థానిక అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కట్టెలపొయతో, వంట చేసి నిరసన తెలియజేశారు, ఈ కార్యక్రమం సందర్భంగా మహిళా సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షురాలు పాకలపాటి ఝాన్సీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడానికి దారుణం అన్నారు. పేద ,మధ్య తరగతి కుటుంబాలపై భారం మోపే విధంగా వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకించారు. సామాన్యులపై భారాలు వేస్తూ కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ పేదల పై భారం అవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచడం దారుణమైన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభావతి, రాజ్యలక్ష్మి నాగరత్నం ,షర్మిల ,బేగం సాబేర, లక్ష్మి ,జయశ్రీ ఖాదర్ బి, సమీనా ,మునిబ, రజియాబి, బియాన్ బి, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు బైక్ ఇస్తే పేరెంట్స్‌పై కేసులు

**ఖమ్మం - మహా:** రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా పోలీసు యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు రోజుల్లో దాదాపు 31 మంది మైనర్ డ్రైవింగ్, 266 డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులు, వెహికల్ ఓనర్లపై ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోను వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. మైనర్లు యాక్సిడెంట్ చేసి ఎదుటి వ్యక్తి చనిపోతే, అతడికి బైక్ ఇచ్చిన యజమానికి 3 ఏండ్ల జైలు శిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెహికల్స్ నడిపితే ఉపేక్షించే ప్రసక్తి లేదని, లైసెన్సు లేనివారికి వాహనాలు ఇవ్వవద్దని యజమానులకు సూచించారు. మైనర్లు బైకులు నడిపి దొరికితే న్యాయస్థానంలో శిక్ష /జరిమానా తప్పదని అన్నారు. మైనర్లకు వాహనాలిచ్చే తల్లిదండ్రులపై సైతం కేసులు నమోదు చేస్తామని,మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వుంటుందని పెర్కొన్నారు. ముఖ్యంగా లక్షలు ఖర్చుచేసి కొనుగోలు చేస్తున్న యువత దానిని నడపడానికి అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ మాత్రం తీసుకోవడం లేదని, హై స్పీడుతో బైకులు నడుతున్నవారిలో మైనర్లే అధికం వున్నారని, ఉత్సాహంగా పరుగులు పెట్టే క్రమంలో యాక్సిడెంట్లకు కారణమవుతున్నారని, ఇలాంటి విషయాల్లో పిల్లలకు మంచిచెడు చెప్పాల్సిన భాధ్యత తల్లిదండ్రులపై వుందని అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని అన్నారు. ఈ ఏడాది మూడు నెలలలో 243 రోడ్డు ప్రమాదాలు జరిగితే ..84 మంది మృతి చెందారని,మరో 686 మందికి తీవ్రమైన గాయాలు అయ్యాయని పెర్కొన్నారు.



### మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రచార పోస్టర్లను

## ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్ -28,మహా:** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రచార పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే సంస్థలుగా పనిచేస్తున్నాయని అన్నారు. పోస్టర్లు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, ముఖ్య ప్రాంతాల్లో ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక అగస్త్య, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి డా. బి. పురంధర్, ప్రాంతీయ సమన్వయ అధికారి వెంకటరామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రాంతాల్లో 102 చెరువుల నిర్మాణం పూడిక తొలగింపు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 28 (మహా):** సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ "నీటి బిందువు జల సింధువు" పేరుతో ఈ నెల ప్రారంభించిన మినీ చెరువుల నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. మే 15 నాటికి సింగరేణి వ్యాప్తంగా మొత్తం 12 ఏరియాల్లో 62 కొత్త చెరువుల నిర్మాణం, 40 చెరువుల్లో పూడిక తొలగింపు పూర్తి చేయాలని ఛైర్మన్ శ్రీ.ఎన్.బలరామ్ ఆదేశించారు. సింగరేణి భవన్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అన్ని ఏరియాల జీఎంలకు, సంబంధిత పర్యావరణ, సివిల్ శాఖల అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికి 20 శాతం పైగా పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగిర పరుస్తూ మే 15 నాటికి మొత్తం చెరువుల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో సింగరేణి నిర్మించిన ఈ చెరువుల్లో నీరు పుష్కలంగా చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలన్నారు. రక్షణ చర్యలుగా మినీ చెరువుల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. తొలుత 50 మినీ చెరువులు నిర్మించాలని భావించినప్పటికీ, గనుల ప్రాంతంలో ఉన్న అవకాశాలను పరిగణలోకి తీసుకొని వీటి సంఖ్యను 62 కు పెంచారు. అలాగే ఇప్పటికే ఉన్న 40 చెరువుల్లో నీటి సామర్థ్యం పెంపుదలకు పూడిక తొలగింపు పనులు చేపట్టాలని నిర్ణయించారు.

సింగరేణిలో గతంలో కేవలం అక్కడక్కడ చెరువుల పూడికను కొన్ని ఏరియాలో తీసిన దాఖలాలు ఉన్నాయి కానీ ఈ విధంగా పెద్ద ఎత్తున చెరువుల నిర్మాణాన్ని చేపట్టడం గతంలో ఎన్నడూ జరగలేదు. ఈ చెరువుల నిర్మాణం సింగరేణి సమీప ప్రాంత భూగర్భ జలాల పెంపుదలకు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది.





# కలెక్టర్ గారూ... మా గోడు పట్టించుకోండి!

## మార్కెట్ ప్రధాన గేట్‌కు తాళాలు వేసి నిరసన

### అస్తవ్యస్తంగా మారిన కొనుగోలు పై రైతులు అగ్రహం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 28 మహా:** నెల రోజులు దాటిన కాంటాలు వేయటం లేదని... కాంటా వేసిన బస్తాలను ఎగుమతి చేయటం లేదని.... తమ గోడు ను పట్టించుకోవాలనీ రైతులు ఆందోళనకు దిగారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని రైతులు సోమవారం మార్కెట్ ప్రధాన గేటు కు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బందిని లోపలికి రాకుండా అడ్డుకున్నారు. ప్రభుత్వం. అధికారుల తీరు పై మండిపడ్డారు. నెల రోజులు దాటుతున్న పట్టించుకోవటం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో కార్యాలయం కు వస్తున్న ఏవో యం.రాధ, మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు వద్ద రైతులు గోడు వినిపించారు. కాంటాలు వేయక... వేసిన ధాన్యం బస్తాలు ఎగుమతులు లేక... మిల్లుల వద్ద దిగుమతులు జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండిపడ్డారు.కేంద్రం నిర్వహాకులు తీరు పై అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా అధికారులతో మాట్లాడి సమస్య ను పరిష్కారిస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ నిధులు వినియోగం




**ఖమ్మం, ఏప్రిల్ -28:మహా:** ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ నిధులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. సమావేశానికి ముందు కాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఖమ్మం దిశ సమావేశంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, పీ.డీ. జాతీయ రహదారుల శాఖ అధికారులు నివేదికలు వివరించారు.

మహా పత్రిక
ANN తెలుగు



# తేమ-శాతం షరతులతో రైతుల సంక్షోభం

## వైరా వ్యవసాయ మార్కెట్‌లో ధర్నా, ట్రాఫిక్‌కు ఆటంకం.

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లా వైరా వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతం కటింగ్ పేరుతో అధికారులు విధిస్తున్న షరతులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, రైతులు రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ఈ ధర్నా కారణంగా గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, సీపీఎం జిల్లా నాయకుడు భూక్య వీరభద్రం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “మార్కెట్ యార్డులో ధాన్యం పోసి 20 రోజులు గడుస్తున్నా అధికారులు కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. తేమశాతం పేరిట కింటాకు ఐదు కేజీల తరుగు విధించడం ద్వారా రైతులను అన్యాయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు” అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ, తేమశాతం నిబంధనలు విధించి రైతుల్ని మోసం చేస్తోందని వారు విమర్శించారు. వర్షాభావ భయంతో మార్కెట్ యార్డుల్లో ధాన్యం పోసిన రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, వెంటనే అన్నిరకాల షరతులు తొలగించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిల్లులకు పంపించిన ధాన్యంపై కూడా తేమ శాతం పేరుతో కటింగ్ విధించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని వారు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజానికే ప్రజలు మద్దతు

## మారెడ్డి నాగేందర్ రెడ్డికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు

**ఖమ్మం - మహా:** ప్రజా సమస్యలను అక్షరాలుగా పట్టించుకుని ప్రభుత్వానికి దిక్సూచి చూపే విలువైన పాత్రను జర్నలిస్టులు వహించాల్సిన అవసరం ఉందని సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. జర్నలిస్టు టి వి సి ఈ ఓ మారెడ్డి నాగేందర్ రెడ్డికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు లభించిన సందర్భంగా, పూర్వ జర్నలిస్టుల మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసేన్, మధు, సాంబశివరావు, ఆదినారాయణ, నరసింహారావు, అర్భన్ శ్రీను, విజేత, పుల్లారావు, చలమయ్య, వెంకటేశ్వరరావు, మహేష్, ఖదీర్, శ్రీనివాసరెడ్డి, వేణు, సీతారామ్, లక్ష్మణశర్మ, ప్రసాద్, శ్రీనివాస్, యాకేష్, భూపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతూ, “ఒకప్పుడు జర్నలిజం ప్రజల ఆశల నైయాంజనం. ప్రజా సమస్యలను మీడియా ప్రభుత్వానికి పరిచయం చేసి పరిష్కరించించే గొప్ప వేదికగా ఉండేది,” అని సీనియర్ జర్నలిస్టులు గుర్తు చేశారు. కానీ, కాలక్రమేణా విలువలు తగ్గిపోతూ, మీడియా దిగజారిపోతున్న దుస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. “విలువల పట్ల నిబద్ధతతో పని చేసిన వారికే ప్రజలు చిరస్థాయిగా మద్దతు ఇస్తారు,” అని స్పష్టం చేశారు. “ఈ తరుణంలో, సీనియర్ జర్నలిస్టులు విలువలతో కూడిన జర్నలిజానికి మద్దతు అందించాలని” సూచించారు. మూడుదశాబ్దాల నుంచి వివిధ ప్రముఖ మీడియా సంస్థల్లో తనదైన ముద్ర వేసుకుంటూ ప్రజల హృదయాల్లో స్థానం పొందిన మారెడ్డి నాగేందర్ రెడ్డికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు లభించడం హర్షణీయమని కొనియాడారు. మరింత ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పూర్వ జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకువచ్చిన అర్భన్ శ్రీను, విజేతలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. “ఈ రీతిలో మిత్రబృందం స్ఫూర్తిగా ముందుకు సాగాలని” ఆకాంక్షించారు.



# న్యాయం కోసం ధర్నాకు దిగిన వృద్ధురాలు

**అశ్వారావుపేట, ఏప్రిల్ 28, మహా:** ఇంటిని వ్రాయించుకున్న కోడలు చివరికి బయటకు గెంటేసింది అంటూ వృద్ధురాలు మణికొండ సీతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం కాలనీలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అత్త ఆస్తిని రాపించుకున్న కోడలు, తనను ఇంటి నుంచి బయటకు నెట్టేసిందని సీతమ్మ వాపోయారు. పోలీసులకు, తహసీల్దార్‌కు పిర్యాదు చేసినా న్యాయం జరగలేదని వృద్ధురాలు కన్నీటి పర్యంతమయ్యారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ ఇంటిముందే కూర్చుని ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.

